www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 3, మార్చి 2025 పేజీలు: 04



## తెలంగాణకు మోడీ అనుకూలమే..

# కుట్రలకు కిషన్‌రెడ్డే ఆధ్యుడు



## పాలమూరు వాసికి పాలించే హక్కులేదా?

## కెసిఆర్ పాలమూరు ద్రోహి.. సీఎం రేవంత్

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)
-జి.శ్రీనివాస యాదవ్ జగత్‌పల్లి-మార్చి 2::

**తెలంగాణ ప్రాంతానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ** సానుకూలంగా ఉన్నా కుట్రలు, కుతంత్రాలకు ఆధ్యుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డే నని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే న్యాయం చేయాలని కోరిన మాపై విమర్శలు చేయడం ఏంటని మండిపడ్డారు. ఆదివారం వనపర్తిలో 1000 కోట్లతో చేపట్టే వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మేఘారెడ్డి అధ్యక్షతన భూమి పూజ చేశారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలతో భూమి పూజ చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆ తర్వాత తాను అద్దె


మిగతా 2లో..

## అవసరమైతే రోబోలతో రెస్క్యూ

# ఆపరేషన్



- రెస్క్యూ ఆపరేషన్ చర్యలు వేగవంతం చేయండి: సీఎం రేవంత్‌రెడ్డి




అచ్చంపేట, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఆర్.భరత్)-ఫిబ్రవరి 2:

ఎస్ఎల్‌బిసి దుర్ఘటనలో చిక్కుకున్న ఎనిమిది మందిని రాడార్ అనే పరికరం ద్వారా గుర్తించిన విషయంలో వాస్తవాలు బయటికి రాలేదని ఆ ప్రదేశాలలో

మిగతా 2లో..










## తెలంగాణకు ప్రధాని మోడీ సానుకూలమే..

# కుట్ర కుతంత్రాలకు కిషన్ రెడ్డే ఆద్యుడు!

(మొదటిపేజీ తరువాయి..)

నివాసం ఉన్న తాను బోయ మషన్న ఇంటిని సందర్శించి వారి కుటుంబ సభ్యులతో కాసేపు చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకొని ముచ్చటించారు. అనంతరం తాను చదువుకున్న బాలుర ఉన్నత పాఠశాల పునర్నిర్మాణానికి భూమి పూజ చేయడంతో పాటు వివిధ అభివృద్ధి పనులకు అక్కడే శంకుస్థాపన చేసి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తన చిన్ననాటి మిత్రులతో ముచ్చటించారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తమిళనాడుకు నిర్మల సీతారామన్ మెట్రో రైలు ప్రాజెక్టును మంజూరు చేయించుకుందని అలాగే కర్ణాటక కూడా అక్కడి బిజెపి నాయకురాలు మెట్రోను తీసుకెళ్తే తెలంగాణలో కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి మెట్రో రైల్ తో పాటు మూసీ ప్రక్షాళనకు అడ్డు తగులుతున్నాడని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ ప్రాంత ప్రజలు గెలిపిస్తే పాలమూరు ప్రాజెక్టులను పడావుగా మార్చి పాలమూరు ద్రోహిగా మారాడని ఆరోపించారు. వనపర్తిలో చదువుతోపాటు సంస్కారం, విద్యార్థి నాయకుడిగా రాజకీయ చైతన్యంతోనే రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయినట్లు వెల్లడించారు. 5 ఏళ్ల క్రితం వనపర్తి లో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ఈ ప్రాంత రాజకీయాలను కలుషితం చేశారని మాజీ ఎమ్మెల్యేలు జయరాములు, డాక్టర్ బాలకృష్ణయ్య, చిన్నారెడ్డి, రావుల చంద్రశేఖర రెడ్డి లు వనపర్తి పేరు నిలబెడితే ఎమ్మెల్యేగా గెలిచిన బిఆర్ఎస్ నాయకుడు రాజకీయాలను డబ్బుమయం చేసి ఈ ప్రాంత పరువును తీశాడని మండిపడ్డారు. యంగ్ ఇండియా వరల్డ్ స్కూల్ కు జయరాములు, 500 పడకల ఆసుపత్రికి డాక్టర్ బాలకృష్ణయ్య, కాశీంనగర్ ఎత్తిపోతల పథకానికి ప్రజా వైద్యులు డాక్టర్ జిల్లెల మాధవరెడ్డి పేర్లు పెడతామని ప్రకటించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, బిజెపి ఒక్కటై ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నాయని అన్నారు. మా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 7625 కోట్ల రూపాయలను రైతు భరోసా నిధుల కింద రైతుల ఖాతాలో వేశామన్నారు. విద్యుత్ వినియోగం 16 వేల మెగావాట్లకు పెరిగిన విద్యుత్ కోతలు లేకుండా చూస్తున్నామని మహిళలకు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్న రాష్ట్రం తమదేనన్నారు. రాష్ట్రంలో 65 లక్షల స్వయం సహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసేందుకు హైటెక్ సిటీ శిల్పారామం పక్కనే మూడు ఎకరాల స్థలంలో 150 స్టాల్స్ ఏర్పాటు చేశామని తెలిపారు. అంబానీ ఆదానీలే కాకుండా స్వయం సహాయక మహిళలు కూడా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేసేలా ప్రోత్సహిస్తున్నామని గుర్తు చేశారు. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి, మంత్రులు సీతక్క, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఎంపీ మల్లు రవి,ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి, రాజేష్ రెడ్డి, వీర్లపల్లి శంకర్, మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి, ఏఐసీసీ నాయకులు సంపత్ కుమార్, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, వివిధ శాఖల ప్రత్యేక కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు,

# అవసరమైతే రెస్క్యూ ఆపరేషన్‌లకు రోబోల సాయం తీసుకోండి: సీఎం

(మొదటిపేజీ తరువాయి..)

తవ్వకాలు జరిపినప్పటికీ ఇతర తవ్వకాలు జరిపినప్పటికీ ఇతర పరికరాలు బయటపడ్డాయి కానీ అవశేషాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. 9వ రోజు సీఎం రేవంత్ రెడ్డి ఎస్ఎల్‌బిసి ప్రమాద ఘటన స్థలాన్ని సందర్శించి సంబంధిత 11 బృందాల ఉన్నతాధికారులతో రివ్యూ సమావేశం దాదాపు గంటకు పైగా నిర్వహించారు. అనంతరం ఎస్ఎల్బీసీ ముఖద్వారం వద్ద మీడియాతో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2004 సం. 32 కిమీ టన్నెల్ పూర్తయ్యింది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో ఈ ప్రాజెక్ట్ మరింత వేగంగా పూర్తయ్యి ఫ్లోరైడ్ బాధిత నల్గొండ ప్రజలకు న్యాయం జరుగుతుంది అని భావించామని, కెసిఆర్ ప్రభుత్వం లో కేవలం రెండు మూడు కిలోమీటర్లు మాత్రమే పనులు చేసి ఎలాంటి నిధులు కేటాయించకుండా ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీఎం మండిపడ్డారు. గత ప్రభుత్వమే సంస్థకు బిల్లులు చెల్లించకపోగా, తిరిగి కంపెనీ కరెంట్ సరఫరా చేయలేదని వసూళ్లకు పాల్పడిందిన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే... ఎలాగైనా ఈ టన్నెల్‌ను పూర్తి చేసి నల్గొండ ఫ్లోరైడ్ సమస్య పరిష్కారానికి కంపెనీకి పెండింగ్ లో ఉన్న బిల్లులు ఇస్తూ, టిబిఎం రిపేర్ కారణంగా దాని పరికరాలను అమెరికా నుండి తెప్పించి పనులు ప్రారంభించామన్నారు. కానీ అనుకొని ఘటనతో ఈ వైపరీత్యం దాపురించిందన్నారు. విపత్తు వచ్చినప్పుడు ప్రభుత్వం అయినా ప్రతిపక్షం అయినా పరిష్కారం కోసం కృషి చేయాలి, సలహాలు సూచనలు చేయాలని దరిద్రపు రాజకీయ విమర్శలు కాదన్నారు. రాష్ట్ర, కేంద్ర అన్ని రకాల రెస్క్యూ ఏజెన్సీలు లోపల చిక్కుకు పోయిన 8 మంది కోసం అలుపెరగకుండా గాలింపు చర్యలు చేపడుతున్నాయన్నారు. ఆ 11 ఏజెన్సీలు తెలంగాణ ప్రభుత్వ ముఖ్యమంత్రిగా నేను వారిని అభినందిస్తున్నన్నారు

### మరికొంత సమయం పడుతుంది..

సొరంగంలో చిక్కుకుపోయిన వారిని రక్షించే చర్యలు కొనసాగుతూనే ఉన్నాయని వారిని గుర్తించేందుకు మరో రెండు మూడు రోజులు ఈ సమస్య పరిష్కారానికి ఈ తొమ్మిది రోజుల ప్రయత్నాలలో రెస్క్యూ బృందాలు అధికారులు ఒక ప్రాథమిక అంచనాకు మాత్రమే వచ్చారన్నారు. లోపల తీసిన మట్టిని బయటకు పంపడం సాధ్యం కావడం లేదు కన్వేయర్ బెల్ట్ రేపు రిపేర్ అయితే పని మరింత వేగంగా జరుగుతుంది. కాగా... ఇప్పటి వరకు రెస్క్యూ సిబ్బంది ప్రమాదపు అంచనా, మిస్ అయిన వారి గుర్తింపు లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయినా పూర్తి స్థాయి పరిష్కారానికి రాలేదన్నారు.

### సమస్య పరిష్కారానికి కృషి చేయాలి..

గతంలో జెన్కో ఫైర్ యాక్సిడెంట్ సమయంలో పీసీసీ అధ్యక్షుడు గా ఉన్న నన్నే గత ప్రభుత్వం నుమతించలేదు. ఉప్పునుంతల పిఎస్ లో ఉంచిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. దేవాదుల ప్రాజెక్టు ఇష్యులో రానివ్వలేదు. కానీ మా ప్రజా ప్రభుత్వంలో అందరినీ వచ్చి చూసేందుకు అనుమతించాం. ఇది ఒక దురదృష్టకరమైన సంఘటన. ప్రభుత్వం ఎక్కడా వెనకడుగులు వేసేది లేదు. ఇంకా దృఢనిశ్చయంతో ప్రాజెక్ట్ పూర్తయ్యేందుకు కృషి చేస్తామన్నారు. మేము ఎవరిని నిర్బంధించలేదు. ప్రతిపక్షాలు మమ్మల్ని తప్పు పట్టే పద్ధతి మంచిది కాదన్నారు. ఇప్పటికీ జరిగిన ప్రమాదం చాలు. రెస్క్యూ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా అవసరమైతే రొబో లను కూడా తెప్పించి వీలయినంత త్వరగా సమస్య పరిష్కరించాలని సిఎం అధికారులకు ఆదేశించామన్నారు. రెస్క్యూ ఆపరేషన్లు పనిచేస్తున్న ఏజెన్సీలు వారి పనితీరు అభినందనీయమని.. మనమందరం ఈ విపత్కర సంఘటన నుండి వారిని కాపాడేందుకు మీడియా ప్రతిపక్షాలు అందరూ పూర్తిగా సహకరించాలని కోరారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గత తొమ్మిది రోజులుగా జరిగిన సంఘటనపై ప్రత్యక్షంగా ఉండి సమీక్షలు చేస్తూ ముందుకు వెళ్తున్న తరుణం నాకంటే ఉత్తంకే ఎక్కువ అనుభవం ఉన్నదని సైన్యంలో పనిచేసిన అనుభవంతో దేశ అంతర్జాతీయ అనుబంధ సంఘాలతో చర్చలు జరిపి రిస్క్యూ ఆపరేషన్ లో పాల్గొనేలా చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ సంఘటనపై సీఎం సందర్శించలేదని ప్రతిపక్ష నాయకులు కేసీఆర్, కేటీఆర్, కిషన్ రెడ్డి మాట్లాడిన తీరును కొట్టి పారేస్తూ మీరు ఎక్కడ పండుకున్నారని సీఎం ప్రశ్నించారు. ఇప్పటికైనా సమస్య పరిష్కారం కోసం ఉన్నతంగా ఆలోచన చేసి మంచి సలహాలు ఇస్తే మంచిదన్నారు. విపత్కర సంఘటనపై ప్రతిపక్ష నాయకులు అర్థరహిత ఆరోపణలు చేస్తున్నారని, వారికి నల్లమల లో ఉన్న భూతాలతో వైద్యం చేయిస్తే వాళ్ల మెదల్లో పేరుకుపోయిన భూతం తొలగిపోతుందని సీఎం చమత్కరించారు. సీఎం పర్యటనలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నాగర్ కర్నూల్ ఎంపీ మల్లురవి, కలెక్టర్ బాదావత్ సంతోష్, ఐజి సత్యనారాయణ, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ ప్రసన్న, డిజాస్టర్ చీఫ్ సెక్రటరీ అరవింద్ కుమార్, ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్.

# స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దరవత్ సురేష్ నాయక్

కొడకండ్ల, నేటి ఫోకస్ న్యూస్




కొడకండ్ల మండల కేంద్రంలో కుమ్మరి కుల,(సంఘం ) పెద్దలతో ఏర్పాటు చేసిన ముఖ్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ...అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాలు, సీసీ రోడ్లు పాలకుర్తి అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే గారితో మాట్లాడి కావాల్సిన పనులను తక్షణమే చేయిస్తానని, వారికి హామీ ఇవ్వడం జరిగింది, ప్రజలు ఎవరు అధైర్యపడవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు. అందుతాయి, గూడు లేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం...! రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు , ప్రచారాల పై ప్రజల్లో అవగాహన కల్పించాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం,రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా విషయంలో ప్రజలు ఎవరు అందోళన చెందవద్దు.. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల లబ్ధి జరుగుతుంది వచ్చే స్థానిక ఎలక్షన్లో కార్యకర్తలు సమన్వయంతో ఒక సైనికులు లాగా పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో %జు+ూ% స్టేట్ డైరెక్టర్ అందే యూకయ్య, జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి, టౌన్ అధ్యక్షులు మసురం రవీందర్,%ూఎ౩% డైరెక్టర్ బత్తుల వెంకన్న, దేవస్థానం మాజీ డైరెక్టర్ అందే వెంకన్న, యూత్ నాయకులు యాకన్న సీనియర్ నాయకులు మార్గం రవీందర్, రఘు పతి, సోమయ్య, బిక్షపతి, కుల సంఘ పెద్దలు సత్తయ్య, వెంకటయ్య, రాజు సత్తయ్య, పుల్లయ్య, సోమయ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాదా బైనామా లో భూమి దొంగ పట్టా చేయించుకున్న మా అన్న

**ఆర్థిక ఇబ్బందుల వల్ల భూమి అమ్ముకుంటే మమ్ములను ఇబ్బందులకు గురిచేస్తున్న మా అన్న**

**నాయకులు అధికారుల అండదండలతో అక్రమ పట్టా పొంది ముప్పుతిప్పలు పెడుతున్న మా అన్న వల్లపు సాయిలు.**

**మా భూమి మాకు వచ్చేలా చూడాలని బాధితుడు వల్లపు వెంకన్న వేడుకోలు.**

నేటి ఫోకస్ న్యూస్ మార్చి 02




తొర్రూరు మండలం మాటేడు గ్రామ శివారులోని మా అమ్మానాన్నలు సంపాదించిన భూమి మా ఇద్దరి అన్నదమ్ములకు సమానగా ఐదెకరాలు పంచి మా అమ్మానాన్నలు రెండున్నర ఎకరాలు ఉంచుకోగా ఆర్థిక ఇబ్బందులతో కొంత భూమిని హైదరాబాదు వారికి 2018లో అమ్ముకోవడం జరిగిందని అప్పుడే అమ్మినభూమికి గిట్టు రాళ్లు కూడా పెట్టి ఇవ్వడం జరిగిందని ఆ తరువాత మా అమ్మ నాన్నల పేరు మీద ఉన్న భూమిని సాదా బైనమాలలో అధికారుల నాయకులు అండదండలతో ఎప్పుడు దొంగ పట్టా చేయించుకున్నాడో మాకు తెలియదు కానీ మేము భూమి హైదరాబాద్ వారికి అమ్మితే హైదరాబాద్ వ్యక్తి తొర్రూరుకు చెందిన కోటిరెడ్డికి అమ్ముకున్నట్లు తెలిసింది. కోటిరెడ్డి ఆ భూమిలో పనులు చేయించుకుంటున్న తరుణంలో కొన్న వారిని మా అన్న వల్లపు సాయిలు ఇబ్బందులకు గురిచేస్తున్నాడని బాధితుడు వల్లపు వెంకన్న ఆవేదన వ్యక్తం చేస్తూ ఆరోపిస్తున్నారు. ఆదివారం వల్లపు వెంకన్న అమ్మిన భూమి దగ్గర తెలిపిన వివరాల ప్రకారం అమ్మానాన్నలు పంచి ఇచ్చిన భూమి ఇద్దరికీ సమానంగా ఉండాలి కానీ నాకు తక్కువ మా అన్నకు ఎక్కువ ఎలా ఉంటుందని మమ్మల్ని అమాయకులను చేసి అధికారులు నాయకులు అండదండలతో దొంగ పట్టా చేయించుకున్నాడని ఆరోపిస్తూ అమ్మ నాన్నలు సంపాదించిన భూమి ఇద్దరికీ సమానంగా ఉండేలా చూడాలని మేము ఆర్థిక ఇబ్బందులతో వేరే వారికి అమ్ముకుంటే వారిని ఇబ్బందులకు గురి చయడం సరికాదని మన కుటుంబ సమస్యలు ఏమైనా ఉంటే మనం కూర్చొని మాట్లాడుకొని గొడవ సద్దుమణిగింప చేసుకునే ప్రయత్నం చేద్దామని వెంకన్న అన్నారు. వల్లపు సాయిలుకు కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ ఉంది నీ దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్నించగా ఉన్నాయని అనడమే తప్ప ఆధారాలు చూపించకపోవడం. మా అన్న దొంగ ఆధారాలు దొంగ పట్టా చేయించుకుని సృష్టించుకున్నాడని మా భూమి మాకు వచ్చే విధంగా సహకరించాలని కోరుతూ... రాత్రికి రాత్రి మేము పెట్టిన గట్టు రాళ్లు విరగ్గొట్టగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే పోలీస్ స్టేషన్కు వచ్చి గేటు రాళ్లు విరగ్గొట్టడం నాది తప్పే అని ఒప్పుకొని గెట్టు రాళ్లు పెట్టించాడని అన్నారు. కావున నా భూమి నాకు వచ్చే విధంగా అధికారులు సహకరించాలని కోరారు.

# ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం

**-ప్రజలకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే మేఘారెడ్డి**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్: ఆదివారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సభ ఏర్పాట్లకు కృషిచేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు.





# ఆలయ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తా : ఎంపీ కడియం కావ్య

పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు మార్చి 02



ఆలయ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు అందిస్తానని ఎంపీ కడియం కావ్య అన్నారు. ఆదివారం మండలంలోని ఉప్పరగూడెం గ్రామంలో ఓ వివాహ వేడుకకు ఆమె హాజరయ్యారు. స్థానికులు గ్రామంలో ఉన్నటువంటి అంజనేయస్వామి దేవాలయా అభివృద్ధికి సాయం అందించాలని కోరారు. దీనిపై ఆమె స్పందించారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేయించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. ఆధ్యాత్మికత గ్రామంలో శాంతి, సామరస్యాన్ని పెంపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు దుంపల ఉప్పలయ్య, సీనియర్ నాయకులు కుమారస్వామి, వేముల వెంకన్న, యూత్ నాయకులు శోభన్, శ్రీరాం సాంబయ్య, నాయకులు దుంపల అశోక్, సోమ లక్ష్మయ్య, భిక్షం, మల్లయ్య, రామనుజం, సంజీవ, ముసుకు కవిత, తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ కార్పొరేషన్ కు సీఎం సానుకూలం

**-మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



రాష్ట్రంలో విశ్వకర్మ కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలత వ్యక్తం చేసినట్లు మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం వనపర్తిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన బహిరంగ సభలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డిని మాజి కౌన్సిలర్ బ్రహ్మం చారి కలిసి రాష్ట్రవ్యాప్తంగా విశ్వబ్రాహ్మణులు 22 లక్షల పైచిలుకు ఉన్నారని అందజేసిన వినతిపత్రంలో పేర్కొన్నారు.

# శ్రీ గురు దత్తాత్రేయ పంచమ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రికను పులి మామిడి రాజుకు అందించిన ఆలయ కమిటీ సభ్యులు

ఫోకస్ న్యూస్ ( స్టేట్ కోఆర్డినేటర్ బామని రఘుపతి ) మార్చి 2

సదాశివపేట పట్టణంలోని శ్రీ స్థానిక మాణిక్ ప్రభు మందిరం ఆలయ పాంగణంలో నెలకొల్పిన శ్రీ దత్తాత్రేయ పంచమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని తేది: 03-03-2025 సోమవారం రోజున శ్రీ సద్గురు బాలమార్తాండ మహారాజ్ చయనయాజి ఆధ్వర్యంలో స్వామివారికి ఉ. 6 గం.లకు అభిషేకము, ఉ. 8 గం.లకు కళాశాల ఊరేగింపు, ఉ. 10 గ.లకు గీతా పారాయణం, మధ్యాహ్నం ఒంటిగంటకు మహా ప్రసాదం వినియోగము శ్రీమతి %డ% శ్రీ. బల్లెం భారతమ్మ - లక్ష్మయ్య కుటుంబ సభ్యులచే నిర్వహించబడును. రాత్రి 7. 00 గ.లకు దత్తాత్రేయుని పల్లకి సేవ సదాశివపేట పట్టణంలోని పురవీధుల గుండా నిర్వహించబడును. తదుపరి ఆలయ ప్రాంగణంలో తెల్లవారుజామున భజన కార్యక్రమము వెంకటాపురం భజన మండలిచే



నిర్వహించబడును. కావున భక్తులందరూ పెద్ద ఎత్తున ఇట్టి కార్యక్రమంలో పాల్గొని శ్రీ సద్గురు దత్తాత్రేయుని కృపకు పాత్రులు కాగలరని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పిలుపునివ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు ఎ. చిదానందం, యస్. మనోహర్, బల్లెం లక్ష్మయ్య, కార్యదర్శి ఎం. విజయ్ కుమార్ యాదవ్, మునిపల్లి సత్యనారాయణ, వాదోని రాజు, రాచన్న, అశోక్, గడ్డం ప్రభు, ఎస్. కిరణ్, బాబు, కె. శంకర్, పండాల జగదీశ్వర్ పంతులు, మున్నేమ్మ, కె. రఘు, వరలక్ష్మి, యస్. ఉషా, అనురాధ మొదలగు వారు పాల్గొన్నారు.



# టైలర్స్ డే సందర్భంగా పలువురికి సన్మాన కార్యక్రమం

ఫోకస్ న్యూస్ ( సికింద్రాబాద్) మార్చి 2

పాసిగుట్ట అంబానగర్ వెల్ విషర్ టైలర్స్ యాజమాని శ్రీరాం గణేష్ మాట్లాడుతూ గత 45సంవత్సరాల నుంచి ఈ వృత్తి నే నమ్ముకున్న, నా పెళ్ళి , నాకు ఇద్దరు కొడుకులు, ఎన్నో బాధలు పడుతూ నా పిల్లలను ఉన్నత స్తాయికి తీసుకొని వచ్చా, వారిద్దరూ అమెరికా లో స్థిరపడ్డారు, నేను మాత్రం వృత్తిని వదులుకోను, నాకు ఆరోగ్యం బాగున్నకున్న కష్టపడుతా, మా తల్లిదండ్రులను,మా అన్నదమ్ముల, అక్కాచెల్లెళ్ళను మరువను, అదేవిధంగా నాకు సన్మానం చేసిన వారికి ధన్యవాదాలు. సుప్రీం సేవా సొసైటీ ఫౌండర్ బొమ్మ నరేంద్ర, ప్రధాన కార్యదర్శి వల్ల కృష్ణమూర్తి మాట్లాడుతూ పార్సిగుట్ట అంబానగర్ లో టైలర్స్ డే సందర్భంగా పలువురికి సన్మానించడం జరిగినది. బొమ్మ నరేంద్ర పద్మశాలి మాట్లాడుతూ గత 45 సంవత్సరాల నుంచి పరిచయంతో మొదట్లో ప్రజలందరూ కూడా టైలర్స్ దగ్గరికి వచ్చి కుట్టించుకునేవారు అధికముగా ఉండేవారు. నేడు కుట్టించుకునే వారు లేక టైలర్స్ కుటుంబాలు ఉపాధి కరువు అవుతున్నది, ఎందుకనగా ఇప్పుడున్న పరిస్థితుల్లో పెద్ద పెద్ద షాపింగ్ మాల్స్ లో కుట్టు కూలికి ఇచ్చే డబ్బులకు, కుట్టిన బట్టలు వస్తున్నాయి. వారికోసం ప్రభుత్వం టైలర్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి వారికి బీమా, 50 ఏళ్ల పై పడ్డ వారికి పించను, రెండు గదుల ఇల్లు ఇవ్వాలి, ఉచిత విద్యుత్తు పథకాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు.



# సాటి మానవుల సేవలతోనే జన్మధన్యం

## - ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలి

## - నేషనల్ హ్యూన్ రైట్స్ మండల అధ్యక్షుడు కుమ్మరి రాంమూర్తి

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిథి సైదులు మార్చి 02

సాటి మనుషులకు సేవలు అందించడంతోనే జన్మధన్యం చేసుకోవచ్చని నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ కుమ్మారి రాంమూర్తి అన్నారు. మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన తాటిపాముల శ్రీనివాస్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా ఆదివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25 కేజీల బియ్యం అందజేశాడు. నేషనల్ హ్యూమన్ రైట్స్ ద్వారా అర్హులకు సేవలందించడంలో స్ఫూర్తి లభిస్తోందని చెప్పారు. అర్హులైన పేదలకు సాయపడే అవకాశం స్వచ్ఛంధ సంస్థలతో వస్తుందని దీంతో మనిషిగా జన్మను సార్ధకం చేసుకోవచ్చన్నారు. తన సంపాదనలో కొంత భాగం ప్రజా సేవకు వెచ్చిస్తాని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం అలవర్చుకోవాలని, పేదలకు చేయూతనందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూత్ అధ్యక్షుడు తంగళ్లపల్లి కిరణ్, మాజీ వార్డు సభ్యులు దంతాలపలి జనారన్, మదెల సురేష్, పలె కొమురుమలు, తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా భట్రాజు ఆత్మీయ సమ్మేళనం




## -సమ్మేళనానికి తరలివచ్చిన బంధుగణం

తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ మార్చ్ 02

జీవిత ప్రయాణంలో నిత్యం బిజీగా గడిపే వారంతా ఒక్కచోట పోగయ్యారు. వృత్తి జీవితాన్ని కాసేపు పక్కన పెట్టి బంధువులతో ఆనందంగా గడిపారు. ఆత్మీయ సమ్మేళనం ద్వారా అనుబంధాలను, బంధుత్వాలను పటిష్టం చేసుకున్నారు. ఆరు తరాల బందు గణమంతా తరలిరాగా కొత్త తరానికి పాత తరాన్ని పరిచయం చేశారు. ఈ అనుబంధాల కలయికకు తొర్రూరు లో నిర్వహించిన భట్రాజు కుల ఆత్మీయ సమ్మేళనం వేదికైంది. పట్టణంలోని సాంప్రదాయ ఫంక్షన్ హాల్ లో ఆదివారం భట్రాజు కుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆరు తరాలకు చెందిన 141 కుటుంబాలు ఒకే వేదికపై కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. తొర్రూరు , గుర్తూరు, వెలికట్ట గ్రామాలకు చెందిన భట్రాజు బంధువులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వివిధ ప్రాంతాల్లో స్థిరపడ్డ మండలంలోని భట్రాజు కుల బంధు గణమంతా ఒక్కచోటికి చేరి ప్రేమ, ఆప్యాయతలను కలబోసుకున్నారు. ఆత్మీయ సమ్మేళనాలు ఐక్యతకు దోహదపడతాయని, కులంలో ఎదిగిన వారు సామాజిక వర్గ అభ్యున్నతికి పాటుపడాలని సంఘ రాష్ట్ర అధ్యక్షులు దేవరాజు విష్ణువర్ధన్ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూర్ణచందర్ రాజు లు కోరారు. పూర్వం రాజుల కాలంలో కవీశ్వరులుగా, మేధో సంపన్నులుగా భట్రాజులు పేరుగాంచారని కొనియాడారు. ఐక్యతతోనే ప్రభుత్వాలు సమస్యలు పరిష్కరిస్తాయని పేర్కొన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలో కుల ప్రముఖులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, కళాధర్ రాజు, కృపాకర్ రాజు, భాస్కర్ రాజు, నారాయణ రాజు, దయాకర్ రాజు, విశ్వధర్ రాజు, అశోక్ రాజు, సత్యాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీపాదరావు జీవితం ఆదర్శప్రాయం

## - బోప్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరు సుధాకర్

- తొర్రూరు ఫోకస్ న్యూస్ మార్చి 02




ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ శ్రీపాదరావు జీవితం ఆదర్శప్రాయమని బోప్వ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకొని ఆదివారం డివిజన్ కేంద్రంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుధాకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాదరావు ఒకరని, వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం గర్వకారణమని తెలిపారు. బడుగుబలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన నాయకుడు శ్రీపాదరావు అని, ఆయన ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా సమర్థ వంతంగా విధులు నిర్వహించారన్నారు. తండ్రి బాటలో మంత్రి శ్రీధర్ బాబు నడుస్తూ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాడని తెలిపారు. రాజకీయాలకు వన్నె తీసుకువచ్చాడని కొనియాడారు.